తాగునీరు అందిస్తున్న సీఎండీ వరుణ్‌రెడ్డి

సామాజిక సేవ అభినందనీయం

- ఎన్పీడీసీఎల్ సీఎండీ వరుణ్‌రెడ్డి

హనుమకొండ, మార్చి 29 : విద్యుత్ అధికారులు సామాజిక కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని టీజీఎన్పీడీసీఎల్ సీఎండీ కర్నాటి వరుణ్‌రెడ్డి అన్నారు. శనివారం నక్కలగుట్టలో సబ్ డివిజన్ ఆవరణలో తెలంగాణ పవర్ డిప్లొమా ఇంజినీర్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలి వేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఎన్పీడీసీఎల్ పరిధిలో 16 ఎన్జీవోస్‌ల ఆధ్వర్యంలో వసతి పొందుతున్న దాదాపు 3వేల మానసిక దివ్యాంగులు, వృద్ధులు, అనాథలు, వితంతువులకు ప్రతి నెలా సహాయం చేయడం విద్యుత్ ఉద్యోగుల ఉదారతకు చిహ్నమన్నారు. కార్యక్రమంలో ఎన్పీడీసీఎల్ ఇన్‌చార్జి డైరెక్టర్లు అశోక్ కుమార్, సదర్‌లాల్, మధుసూదన్, సీజీఎంలు రవీంద్రనాథ్, వెంకటరమణ, జీఎంలు వేణు బాబు, హనుమకొండ ఎస్ఈ మధుసూదన్, తెలంగాణ పవర్ డిప్లొమా ఇంజినీర్స్ అసోసియేషన్ రాష్ట్ర సెక్రటరీ జనరల్ బీసీ రెడ్డి, ఎన్పీడీసీఎల్ సెక్రటరీ జనరల్ నార్ల సుబ్రమణేశ్వర్‌రావు, అడ్వైజర్ మధుసూదన్, అధ్యక్షుడు ఇంద్రసేన, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నరేందర్, ఎన్పీడీసీఎల్ డిప్యూటీ జనరల్ సెక్రటరీ మల్లికార్జున్, హనుమకొండ సర్కిల్ సెక్రటరీ అనిల్ కుమార్ పాల్గొన్నారు.

వన్ టైం సెటిల్‌మెంట్‌ను వినియోగించుకోవాలి

వరంగల్, మార్చి 29 : ఆస్తి పన్నుల చెల్లింపుల్లో ప్రభుత్వ కల్పించిన వన్ టైం సెటిల్‌మెంట్ స్కీంను సద్వినియోగం చేసుకోని అపరాధ రుసుముపై 90 శాతం రాయితీ పొందాలని గ్రేటర్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే ఒక ప్రకటనలో కోరారు. మార్చి 31తో రాయితీ గడువు ముగుస్తుందని, 30, 31వ తేదీ రెండు రోజులు సెలవు రోజుల్లో సైతం సిటిజన్ సర్వీస్ సెంటర్లు, మీ సేవ కేంద్రాలు పని చేస్తాయన్నారు. కార్పొరేషన్ పన్నుల విభాగ సిబ్బంది బిల్ కలెక్టర్లు, వార్డు అధికారులు క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉంటారని, బకాయిదారులు పన్నులు చెల్లించాలని కోరారు. జీడబ్ల్యుఎంసీ మొబైల్ యాప్ ద్వారా లేదా https://gwmc.gov.in లేదా cdmataxenquiry.aspxలో చెల్లించాలన్నారు.

విద్యుత్ సమస్యల పరిష్కారానికి '1912'

హనుమకొండ, మార్చి 29 : విద్యుత్ వినియోగదారులకు ఎటువంటి విద్యుత్ సమస్య తలెత్తినా టోల్ ఫ్రీ నంబర్ 1912లో సంప్రదించాలని హనుమకొండ, వరంగల్ సర్కిల్స్ ఎస్ఈలు మధుసూదన్‌రావు, గౌతంరెడ్డి సంయుక్త ప్రకటనలో తెలిపారు. ఈ టోల్ ఫ్రీ నంబర్ 24/7 అందుబాటులో ఉంటుందన్నారు. ట్రాన్స్‌ఫార్మర్ల ఫెయిల్యూర్లు, బిల్లులో ఏమైనా హెచ్చుతగ్గులు ఉన్నా, ఫ్యూజ్ ఆఫ్ కాల్స్, విద్యుత్ మీటర్ల మార్పు, కొత్త సర్వీసుల మంజూరు, పేరు, క్యాటగిరీ మార్పు, లోడ్ మార్పు తదితర సమస్యలకు టోల్ ఫ్రీ నంబర్‌లో సంప్రదించాలని కోరారు.

ఏప్రిల్ 4న పరకాలలో జాబ్ మేళా

దామెర/శాయంపేట, మార్చి 29 : మండలంలోని నిరుద్యోగులు వచ్చే నెల 4వ తేదీన పరకాలలోని లలిత కన్వెన్షన్ హాల్‌లో జరిగే జాబ్‌మేళాకు హాజరు కావాలని శాయంపేట ఇన్‌స్పెక్టర్ రంజిత్‌రావు, దామెర ఎస్సై కొంక అశోక్ శనివారం తెలిపారు. టెక్నికల్ స్కిల్స్ ఉన్న యువత తమ సర్టిఫికెట్లతో ఈ జాబ్‌బేళాకు హాజరు కావాలని, దామెర పోలీస్‌స్టేషన్‌లో తమ పేర్లు నమోదు చేసుకోవాలని, వివరాలకు 8712685020 నంబర్‌లో సంప్రదించాలని కోరారు.

కఠిన ఉపవాసంతో జీవన విధానంలో మార్పు

బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్ భాస్కర్

ఇఫ్తార్ విందులో మాట్లాడుతున్న దాస్యం వినయ్ భాస్కర్

హనుమకొండ, మార్చి 29 : కఠిన ఉపవాసం జీవన విధాన మార్పునకు దో హద పడుతుందని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. రంజాన్ సందర్భంగా శనివారం సాయంత్రం బాలసముద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గంగా జమునా తెహజీబ్‌కు తెలంగాణ జన జీవనం దర్పణంగా నిలుస్తుందన్నారు. స్వరాష్ట్ర పోరులో ముస్లింలు మసీదుల్లో ప్రత్యేక ప్రార్థనలు చేశారని గుర్తు చేశారు. అలాగే ఉద్యమాన్ని గమ్యానికి చేర్చడంలో తోడ్పడ్డారని తెలిపారు. తెలంగాణ తొలి సీఎం కేసీఆర్ ముస్లిం మైనార్టీల అభ్యున్నతికి పదేండ్ల పాటు పలు సంక్షేమ పథకాలు అమలు చేశారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ముస్లిం, మైనార్టీల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించిందన్నారు. కుడా మాజీ చైర్మన్ మర్రి యా దవరెడ్డి, కార్పొరేటర్లు బోయినపల్లి రంజిత్ రావు, చెన్నం మధు, బొంగు అశోక్ యాదవ్, సోడా కిరణ్, వరంగల్ పశ్చిమ నియోజకవర్గ కో ఆర్డినేటర్ పులి రజినీకాంత్, మైనార్టీ నాయకుడు నయీమొద్దీన్, ఖుద్దూస్, ఖలీల్, ఖదీర్, సోనీ, గౌస్ ఖాన్, ఇస్మాయిల్, ముర్తజా, మహమూద్, ఫారూక్, రఘు, వీరు పాల్గొన్నారు.

మత సామరస్యానికి నిదర్శనం ఇఫ్తార్
– ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి

మత సామరస్యానికి నిదర్శనంగా ఇఫ్తార్ విందులు నిలుస్తున్నాయని ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి అన్నారు. జిల్లా టీఎన్జీవోస్ యూనియన్ అధ్యక్షుడు ఆకు ల రాజేందర్ ఆధ్వర్యంలో టీఎన్జీవోస్ భవన్‌లో జరిగిన ఇఫ్తార్ విందుకు ఎమ్మె ల్యే, అదనపు కలెక్టర్ వెంకట్‌రెడ్డి, టీఎన్జీవోస్ కేంద్ర సంఘం అధ్యక్షుడు మారం జగదీశ్వర్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ అజీజ్ ఖాన్ హాజరయ్యారు. ఈ సందర్భం గా అదనపు కలెక్టర్, టీఎన్జీవో కేంద్ర సంఘం అధ్యక్షుడు, జిల్లా అధ్యక్షుడు, స్థానిక కార్పొరేటర్ చీకటి శారద ఉద్యోగులకు రంజాన్, ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. ఐఆర్‌సీఎస్ స్టేట్ మెంబర్ ఈవీ శ్రీనివాస్‌రావు, టీఎన్జీవోస్ జిల్లా కార్యదర్శి బైరి సోమయ్య, అసోసియేట్ అధ్యక్షుడు పుల్లూరు వేణుగోపాల్, కోశాధికారి పనికెల రాజేశ్, గౌరవాధ్యక్షుడు శ్యామ్ సుందర్ పాల్గొన్నారు.

వేడుకల్లో పాల్గొన్న ఫౌండర్ దేవేందర్‌రెడ్డి, వాహిని

వాగ్దేవిలో ఘనంగా ఉగాది వేడుకలు

హసన్‌పర్తి, మార్చి 29 : హనుమకొండలోని వాగ్దేవి కాలేజీ ఆఫ్ ఫార్మసీలో శనివారం ఉగాది వేడుకలు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా డీఎస్‌టీ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా చైర్మన్ రామానంద్ రామనాథన్, వాగ్దేవి విద్యాసంస్థల ఫౌండర్ సీహెచ్ దేవేందర్‌రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ వాహిని, ప్రిన్సిపాల్ శ్రీనివాస్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా దేవేందర్‌రెడ్డి మాట్లాడుతూ.. ఉగాది కొత్త ఆలోచనలు, ఆశయాలకు నాంది పలకాలన్నారు. ఇలాంటి ఉత్సవాలు మన సంస్కృతి, ఐక్యతను పెంపొందించడానికి ఉపయోగపడుతాయన్నారు. అసిస్టెంట్ ప్రొఫెసర్లు రజినీ, రాగిణి పాల్గొన్నారు.

ప్రజలకు కలెక్టర్ ఉగాది శుభాకాంక్షలు

హనుమకొండ, మార్చి 29 : జిల్లా ప్రజలకు కలెక్టర్ ప్రావీణ్య నూతన తెలుగు సంవత్సరాది, ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలిపారు. తెలుగు వారి పండుగలు ఉగాదితోనే మొదలవుతాయని శ్రీ విశ్వావసు నామ సంవత్సరం ప్రజలందరి జీవితంలో కొత్త వెలుగులు నింపాలని, సిరిసంపదలు సమకూరాలని ఆకాంక్షించారు.

కల్యాణలక్ష్మి, సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

ధర్మసాగర్ : ఎంపీడీవో కార్యాలయంలో కల్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కడియం శ్రీహరి

ధర్మసాగర్/వేలేరు, మార్చి 29 : ధర్మసాగర్, వేలేరులో శనివారం ఎమ్మెల్యే కడియం శ్రీహరి లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. అనారోగ్యానికి గురై ఆర్థిక స్తోమత లేక దవాఖానలో చికిత్స పొందిన నిరుపేదలకు అండగా సీఎం సహాయనిధి నిలుస్తున్నదన్నారు. ధర్మసాగర్ మండలానికి సంబంధించి 14మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్, 88మందికి ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు, వేలేరు మండలానికి చెందిన 10 మందికి కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్, 26మందికి సీఎం సహాయ నిధి చెక్కులు పంపిణీ చేశామన్నారు. అనంతరం వేలేరు జామా మసీదు కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందుకు హాజరయ్యారు. తహసీల్దార్లు సదానందం, కొమి, ఎంపీడీవోలు అనిల్‌కుమార్, లక్ష్మీప్రసన్న, ఏవో కవిత, నాయకులు సమ్మిరెడ్డి, కత్తి సంపత్ పాల్గొన్నారు.

సహకార సంఘాల బలోపేతానికి కృషి చేయాలి

టెస్కాబ్ చైర్మన్ మార్నేని రవీందర్‌రావు

హనుమకొండ, మార్చి 29 : సహకార సంఘాల బలోపేతానికి కృషి చేయాలని తెలంగాణ రాష్ట్ర కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ చైర్మన్ మార్నేని రవీందర్‌రావు అన్నారు. శనివారం నక్కలగుట్టలోని హనుమకొండ జిల్లా సహకార కేంద్ర బ్యాంకు కార్యాలయంలో జరిగిన డీసీసీబీ జిల్లా స్థాయి సాధికార కమిటీ (డీఎల్ఈసీ) సమావేశానికి ఆయన హాజరయ్యారు. డీసీసీబీ స్థాయి సహకార సంఘాలను బలోపేతం చేసేందుకు తీసుకోవాల్సిన చర్యలు, సంఘాల అంతర్గత సమస్యల పరిష్కారం, ప్రభుత్వ జీవో 44 అమలుపై చర్చించారు. కార్యక్రమంలో వరంగల్, హనుమకొండ, జనగామ, ములుగు డీసీవోలు నీరజ, సంజీవరెడ్డి, రాజేందర్‌రెడ్డి, సర్దార్‌సింగ్, సీఈవో వజీర్ సుల్తాన్, జీఎం ఉషశ్రీ, డైరెక్టర్ జగన్ మోహన్‌రావు, డీజీఎం అశోక్, మహబూబాబాద్ ఏఆర్ సయ్యద్ గౌస్ పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

శ్రీ లక్ష్మిప్రసన్న రియల్ ఎస్టేట్స్

★రామన్నపేట: G+2, 3 బెడ్‌రూమ్స్, 2 సింగిల్ పోర్షన్స్, 2 సింగిల్ బెడ్ రూమ్స్, 204 గజాలు, 80 లక్షలు, G+1, 30 Lakhs, G+2, 2, 20, Co, G+1, 1.50 C 204, 65 Lakhs, 73.18 Lakhs, G+1, 84.45 Lakhs. Cell: 8096104080, 9292104080
NTW-336910

సెప్టిక్ ట్యాంక్ క్లినర్

★ సెప్టిక్ ట్యాంక్ క్లినర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్పర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043, 9866584455.
NTW-326545

ఇండిపెండెంట్ ఇళ్లు అమ్మకం

★హన్మకొండ సమీపంలోని యాదవనగర్ పెట్రోల్ పంప్ రెడ్డిపురం ప్రాంతంలో సాయికృపా కాలనీలో రెండు కొత్త తూర్పు ముఖంగా187 గజాల ఇండిపెండెంట్ ఇళ్లు అమ్మకానికి ఉన్నాయి. Cont: VRN Developers & Builders-9700101918.
NTW-000

TOURS & TRAVELS

★16/04/25 అయోధ్య, కాశీ, నేపాల్, ముక్తినాథ్ యాత్ర & 09/05/25 సరస్వతీ పుష్కరాలు, చార్‌ధామ్ యాత్ర. రై+బ+భో+వ. భాగ్యలక్ష్మి టూర్స్. Ph: 9397617094.
NT-1899

WANTED HOSPITAL STAFF

★WANTED LAB-TECHNICIANS (Exp.) OT-TECHNICIANS, MEDICAL SHOP BOYS (Exp.) & Aayammas. Cont: Guardian Hospital, Mulugu 'x' Road, Warangal. 12 to 2 pm.
NTW-496

PLOT FOR SALE



★ఉగాది ఆఫర్: ఫ్రీ ప్లాట్ పొందండి. కేవలం 1,000/- రూపాయలతో 6 లక్షల 150 గజాలు ప్లాట్ పొందండి. బుకింగ్ అమౌంట్: 10,000/- EMI 30 నెలలు. Ph: 9392256585 / 7238916456.
NT-330921-All

★వరంగల్ హైవే రఘునాథ్‌పల్లికి దగ్గరలో 2 లక్షలకే 121 Sq.yds. Plots అన్ని డెవలప్‌మెంట్స్‌తో కలవు. స్పాట్ రిజిస్ట్రేషన్. ఫోన్: 8523041059.
NT-329891

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552
HANAMKONDA 9182777563
WARANAGAL 9182777556
JAYASHANKAR BHUPALPALLY - 9182777135
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565

'ఐలోని' హుండీ ఆదాయం రూ.1.22 కోట్లు

ఐనవోలు, మార్చి 29 : ఐనవోలు మల్లన్న దేవస్థానానికి హుండీ ఆదాయం రూ.1.22 కోట్లు సమకూరింది. ఈ నెల 4 నుంచి 29వ తేదీ వరకు 25 రోజులకు హుండీ, వివిధ రకాల టికెట్ల ద్వారా ఈ ఆదాయం వచ్చింది. ఒక్క రోజుకు రూ. 4,89,022 సమకూరిందని శనివారం ఆలయ ఈవో అద్దంకి నాగేశ్వర్‌రావు తెలిపారు. మొత్తం 23 హుండీలను లెక్కించగా రూ. 25,96,561 వచ్చింది. వివిధ టికెట్ల ద్వారా రూ. 96,00,029 వచ్చింది. హుండీ, టిక్కెట్ల ద్వారా దేవాలయానికి మొత్తం ఆదాయం రూ.1,22,25,561 వచ్చిందని ఈవో ప్రకటించారు. అనిల్‌కుమార్, ఆర్ఐ రాణి, కానిస్టేబుళ్లు పరమేశ్వరి, యాస్మిన్, శ్రీనివాస్, శ్రీలక్ష్మి వెంకటేశ్వర సేవా సమితి మహబూబాబాద్, అర్చకులు, సిబ్బంది కిరణ్, శ్రీకాంత్, కన్నయ్య, రాజు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాన్ని పరామర్శించిన బోయినపల్లి

సారమ్మ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న బోయినపల్లి వినోద్‌కుమార్

హసన్‌పర్తి, మార్చి 29 : బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు బండి రజినీకుమార్ తల్లి సారమ్మ ఇటీవల అనారోగ్యంతో బైరాన్‌పల్లిలో మృతి చెందింది. మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్‌కుమార్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చింత సదానందం శనివారం సారమ్మ చిత్రపటం వద్ద నివాళులర్పించారు. అనంతరం రజినీకుమార్ కుటుంబాన్ని పరామర్శించారు. మాజీ కార్పొరేటర్ యాదగిరి, మాలమహానాడు రాష్ట్ర ఉపాధ్యక్షులు బాబురావు, అశోక్, వర్ధన్నపేట మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సంపత్‌రావు పాల్గొన్నారు.

చెరువు మట్టితో భూములు సారవంతం

ఎల్కతుర్తి, మార్చి 29 : చెరువు మట్టిని రైతులు తమ భూముల్లో పోయించుకోవడం ద్వారా నేలలు సారవంతమై అధిక దిగుబడులు సాధించొచ్చని కేవీకే ఫీల్డ్ అధికారులు రావుల లత, వంగ రఘు చెప్పారు. శనివారం మండలంలోని పెంచికల్‌పేట గ్రామంలో రైతులకు చెరువు మట్టిపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బీసీఐ ప్రాజెక్ట్ ద్వారా పత్తి రైతులందరికీ మట్టి పరీక్షలు ఉచితంగా చేస్తామని, పెసర, మినుము లాంటి నవ ధాన్య పప్పు జాతి పంటలు, పచ్చి రొట్టె ఎరువులుగా వేయడం వల్ల నేల నుండి వెలువడే కార్బన ఉద్గారాలు తగ్గుతాయని అన్నారు. మేలైన విత్తనాలు ఎంపిక చేసుకోవాలన్నారు. అనంతరం కూలీలకు మజ్జిగ ప్యాకెట్లు అందజేశారు.

భద్రకాళి ఆలయంలో నేటి నుంచి వసంతోత్సవాలు

వరంగల్, మార్చి 29 : భద్రకాళీ ఆలయంలో ఉగాది పర్వదినం ఆదివారం నుంచి ఏప్రిల్ 6వ తేదీ వరకు వసంత నవరాత్రి ఉత్సవాలు నిర్వహించనున్నట్లు ఆలయ ఈవో శేషుభారతి తెలిపారు. ఉదయం 4గంటలకు పూర్ణాభిషేకంతో వసంత నవరాత్రి ఉత్సవాలు ప్రారంభమవుతాయని చెప్పారు. ఉత్సవాల్లో భాగంగా ప్రతి రోజు అమ్మవారికి లక్ష పుష్పార్చన నిర్వహిస్తామని తెలిపారు. ఉగాది రోజు సాయంత్రం 6 గంటలకు బ్రహ్మశ్రీ ఐనవోలు రాధాకృష్ణ శర్మ ఆలయ ప్రాంగణంలో పంచాంగం చెబుతారని తెలిపారు.

హంతక కగార్ దాడులను ఖండించండి

మావోయిస్టు పశ్చిమ బస్తర్ డివిజన్ అధికార ప్రతినిధి మోహన్

సుబేదారి, మార్చి 29 : ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం గంగలూరు, కాంకేర్, ఇంద్రావతి ఏరియాలో జనవరి 12 నుంచి మార్చి 25 వరకు 78మంది మావోయిస్టులు, ఆదివాసీలను హతమార్చిన కేంద్ర, రాష్ట్ర హంతక కగార్ దాడులను ప్రజాస్వామికవాదులు, ప్రజా సంఘాలు ఖండించాలని మావోయిస్టు పార్టీ బస్తర్ డివిజన్ అధికార ప్రతినిధి మోహన్ పిలుపునిచ్చారు. ఈ మేరకు శనివారం ఆయనొక ప్రకటన విడుదల చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పథకం ప్రకారం 2, 3 రాష్ట్రాలను సమన్వయం చేస్తూ నాలుగు నుంచి పది వేల కేంద్ర, రాష్ట్ర బలగాలతో వలయాలుగా చుట్టుముట్టి దాడులు నిర్వహిస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. దండకారణ్యం నుంచి ఆదివాసీ ప్రజలను ఖాళీ చేయించి మావోయిస్ట్ విప్లవోద్యమాన్ని నిర్మూలించి, అటవీ ఖనిజ సంపదను సామ్రాజ్యవాదులకు, కార్పొరేట్ శక్తులకు దోచిపెట్టడానికి కుట్రపూరితంగా దాడి చేస్తున్నాయని మో హన్ విమర్శించారు. ఆదివాసీ పోరాటాలను, ప్రజాస్వామిక హక్కులను కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఆయన పేర్కొన్నారు. కగార్ దాడులకు వ్యతిరేకంగా ఏప్రిల్ 4న బీజాపూర్ జిల్లా బంద్ పాటించాలని పిలుపునిచ్చారు. మోదీ, అమిత్‌షాల దుష్ట పాలనకు వ్యతిరేకంగా, కగార్ హింసాకాండకు వ్యతిరేకంగా పీడీత, ప్రజాస్వామిక వాదులు పోరాడాలని ఆయన కోరారు.

అభ్యంతరాలుంటే తెలుపాలి

నయీంనగర్, మార్చి 29 : జిల్లాలో ఖాళీగా ఉన్న 13 ఏంఎల్‌హెచ్‌పీ(మిడ్ లెవల్ హెల్త్ కేర్ ప్రొవైడర్)పోస్టులకు ఈ నెల 26వ తేదీ వరకు దరఖాస్తులు స్వీకరించామని, ఈ నెల 27, 28న వాటిని స్క్రూటినీ చేసి ప్రొవిజనల్ మెరిట్ జాబితా శనివారం కలెక్టరేట్ రెండవ అంతస్తులోని డీఎంహెచ్‌వో కార్యాలయంలో ప్రదర్శించామని డీఎంహెచ్‌వో అప్పయ్య ఒక ప్రకటనలో తెలిపారు. వీటిని hanumakonda. telangana.gov.in వెబ్‌సైట్‌లో ఉంచామని, ఎవరికైనా అభ్యంతరాలు ఉంటే వచ్చేనెల 2,3న సాయంత్రం 5గంటల్లోగా కార్యాలయంలో లిఖిత పూర్వకంగా సమర్పించాలని కోరారు.

ఇఫ్తార్ విందుకు ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి

గుండేడులో ఇఫ్తార్ విందుకు హాజరైన ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డిని సన్మానిస్తున్న ముస్లింలు

కమలాపూర్, మార్చి 29 : మండలంలోని గుండేడు గ్రామంలో శుక్రవారం రాత్రి జరిగిన ఇఫ్తార్ విందుకు హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి హాజరయ్యారు. ఎమ్మెల్యే ముస్లింలతో కలిసి విందు చేశారు. అనంతరం ఎమ్మెల్యేను ముస్లింలు శాలువాతో సత్కరించారు. తక్కళ్లపల్లి సత్యనారాయణరావు, లాండిగ లక్ష్మణ్‌రావు, ఇంద్రసేనారెడ్డి, పోరండ్ల కృష్ణప్రసాద్, సాంబయ్య ఉన్నారు.

ముస్లింలకు నిత్యావసరాల పంపిణీ..

ఐనవోలు : మండలంలోని గర్మిళ్లపల్లి గ్రామంలో మాజీ ఎంపీటీసీ బీరం మౌనిక-దేవేందర్‌రెడ్డి గ్రామంలోని 75 ముస్లిం కుటుంబాలకు నిత్యావసరాలు పంపిణీ చేశారు. ముస్లింలకు అడ్వాన్‌గా రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.

కాజీపేట రైల్వే డివిజన్ ఏర్పాటును అడ్డుకుంటే ఊరుకోం..

పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి

కాజీపేట, మార్చి 29 : కాజీపేట రైల్వే డివిజన్ ఏర్పాటు కాకుండా ఆంధ్రా అధికారులు కుట్ర పన్నుతున్నారని, అడ్డుకుంటే ఊరుకోమని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి హెచ్చరించారు. కాజీపేటలోని రైల్వే ఎంప్లాయిస్ సంఘ్ కార్యాలయంలో శనివారం ఆయన మేయర్ గుండు సుధారాణితో కలిసి కాజీపేట క్రూ ల్యాబీ నుంచి 185 మంది లోకో రన్నింగ్ స్టాఫ్‌ను కుదించేందుకు రైల్వే అధికారులు ఉత్తర్వులు జారీ చేసిన నేపథ్యంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాజీపేట డివిజన్ కాకుండా ఆంధ్రా అధికారులు కుట్ర పన్నడం సరికాదన్నారు. కాజీపేటను నిర్వీర్యం చేసేందుకు రైల్వే (సీఈఎల్ఈ) చీఫ్ ఎలక్ట్రికల్ లోకో ఇంజినీర్ రాథోడ్ మరికొంత మంది ఆంధ్రా అధికారులతో కలిసి కుట్ర పన్నాడని, పద్ధతి మార్చుకోవాలని, లేకుంటే ఇంటిని ముట్టడించి తరిమికొడుతామన్నారు. రాష్ట్రంలోని కేంద్ర మంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్ కాజీపేటకు జరుగుతున్న అన్యాయాన్ని అడ్డుకునేందుకు సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు. కార్పొరేటర్లు జక్కుల రవీందర్, విజయశ్రీ రజాలీ పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి

వరంగల్ పశ్చిమ అభివృద్ధికి కృషి..

హనుమకొండ చౌరస్తా/కాజీపేట : పశ్చిమ నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తామని ఎమ్మెల్యే అన్నారు. మచిలీబజార్, నబీఖాన వద్ద రూ.75 లక్షలతో రోడ్లు, డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేశారు. కార్పొరేషన్ ఫ్లోర్ లీడర్ తోట వెంకటేశ్వర్లు, 7వ డివిజన్ కార్పొరేటర్ వేముల శ్రీనివాస్, డివిజన్ అధ్యక్షుడు శోభనబోయిన కుమార్‌యాదవ్, మాజీ కార్పొరేటర్ నజీమ్ జిహాన్, నజీర్, గంగు ఉపేంద్రశర్మ, అంబటి మహేందర్, పల్లం రమేశ్ పాల్గొన్నారు. అలాగే కాజీపేటలోని ఇంపీరియల్ కాలనీలో రూ.13 లక్షలతో సీసీ రోడ్డు, పోచమ్మగుడి కాలనీలో రూ.3లక్షలతో చేపట్టే పైప్‌లైన్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. కార్పొరేటర్ విజయశ్రీ రజాలీ పాల్గొన్నారు.

నేడు బీఆర్ఎస్ ఆఫీసులో పంచాంగ శ్రవణం

హనుమకొండ, మార్చి 29 : శ్రీ విశ్వావసు నామ సంవత్సరాది ఉగాది పర్వదినం సందర్భంగా బాలసముద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో పంచాంగ శ్రవణం నిర్వహిస్తున్నారు. ఆదివారం సాయంత్రం 5.30గంటలకు జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్ భాస్కర్ ఆధ్వర్యంలో ఉగాది వేడుక, పంచాంగ శ్రవణం నిర్వహిస్తామని పార్టీ నాయకులు తెలిపారు.

సనాతన ధర్మానికి ప్రతీక పంచాంగం

హనుమకొండ చౌరస్తా, మార్చి 29 : సనాతన ధర్మానికి ప్రతీక పంచాంగమని తెలంగాణ అర్చక సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు గంగు ఉపేంద్రశర్మ, ప్రముఖ వైద్యుడు గజ్జెల రాజభరత్‌కుమార్, ప్రొఫెసర్ విజయ్‌బాబు, మామునూరు ఏసీపీ బొంపెల్లి తిరుపతి, రాష్ట్ర విశ్వబ్రాహ్మణ, విశ్వకర్మ సంఘం ప్రధాన కార్యదర్శి చొల్లేటి కృష్ణమాచార్యులు, హనుమకొండ జిల్లా సీనియర్ సిటిజన్ ట్రిబ్యునల్ మెంబర్ అనసూరి చంద్రమౌళి అన్నారు. హనుమకొండ కుమార్‌పల్లిలోని సన్‌షైన్ కన్వెన్షన్ హాల్‌లో వరంగల్ ఉమ్మడి జిల్లా విశ్వబ్రాహ్మణ అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ (వోపా) అధ్యక్షుడు శ్రీరామోజు నాగరాజారావు అధ్యక్షతన పంచాంగ ఆవిష్కరణ, పండిత గోష్ఠి, కవి సమ్మేళనం, అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా పంచాంగకర్త, సిద్ధాంత కళాప్రపూర్ణ బేతోజు సత్యనారాయణ సిద్ధాంతి, పంచాంగరత్న వెంకట మధుసూదనాచార్యులు, అనేక రంగాల్లో రాణిస్తున్న 50 మంది ప్రముఖులకు విశ్వావసు నామ సంవత్సర ఉగాది పురస్కారాలు అందజేసి సత్కరించారు.

నేటి నుంచి వేయిస్తంభాల ఆలయంలో బ్రహ్మోత్సవాలు

హనుమకొండ చౌరస్తా, మార్చి 29 : రుద్రేశ్వరస్వామి ఆలయంలో ఈ నెల 30వ తేదీ నుంచి జరగనున్న సీతారాముల కల్యాణ బ్రహ్మోత్సవాలకు సర్వం సిద్ధం చేశారు. ఉదయం 5 గంటలకు సుప్రభాతసేవ, శర్కరచులతో చేసిన ప్రసాదం స్వామి వారికి నివేదించి భక్తులకు అందజేయనున్నారు. సీతారామ, లక్ష్మణ, ఆంజనేయస్వామిఉత్సవమూర్తులకు అంకురారోహణతో బ్రహ్మోత్సవాలు ప్రారంభించనున్నారు. సాయంత్రం విశ్వావసు నామ ఉగాది వేడుకలు ప్రారంభమవుతాయని గంగు ఉపేంద్రశర్మ, కార్యనిర్వాహణాధికారి అనిల్‌కుమార్ తెలిపారు.

ఎంపీపీఎస్‌లో ఉగాది సంబురాలు

శాయంపేట : శాయంపేట మండలం పెద్దకోడెపాక ఎంపీపీఎస్‌లో ఉగాది వేడుకలు జరిగాయి. పాఠశాల ఆవరణలో ఉగాది పర్వదినం ప్రాశస్త్యం తెలిసే విధంగా పచ్చడి, భక్షాలు తయారు చేసి విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, గ్రామస్తులకు పంపిణీ చేశారు. తెలుగు నూతన సంవత్సరం ఉగాదిని పురస్కరించుకుని విద్యార్థుల చిత్రాలతో రూపొందించిన క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. హెచ్‌ఎం లక్ష్మీనారాయణ, కుమారస్వామి, కాంప్లెక్స్ హెచ్‌ఎం సారయ్య పాల్గొన్నారు.

10 ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

ఐనవోలు, మార్చి 29 : ఇసుకను అక్రమ రవాణా చేస్తున్న 10 ట్రాక్టర్లను పట్టుకున్నట్లు ఎస్సై పస్తం శ్రీనివాస్ శనివారం తెలిపారు. నందనం ఆకేరు వాగు నుంచి ఎటువంటి అనుమతులు లేకుండా ఇసుక రవాణా చేస్తున్నట్లు వచ్చిన సమాచారం మేరకు సోదాలు నిర్వహించి 10 ఇసుక ట్రాక్టర్లను సీజ్ చేసి పోలీసు స్టేషన్‌కు తరలించినట్లు పేర్కొన్నారు. డ్రైవర్లు, ఓనర్లపై కేసు నమోదు చేశామన్నా రు. కాగా, పట్టుకున్న కొన్ని ఇసుక ట్రాక్టర్లపై నాయకుల పైరవీలతో కేసు పెట్టకుండానే విడిచిపెట్టారని ట్రాక్టర్ల ఓనర్లు ఆవేదన వ్యక్తం చేశారు.

వ్యక్తిని కాపాడిన పోలీసులు

మడికొండ, మార్చి 29 : మడికొండ పోలీసు స్టేషన్ పరిధిలోని తరాలపల్లి గ్రామానికి చెందిన పుల్యాల సందీప్‌రెడ్డి తనకు ఉన్న ఆర్థిక సమస్యల వల్ల ఆత్మహత్యా యత్నం చేసుకుంటాను అని ఇంట్లో నుంచి వెళ్లిపోయాడు. విషయం తెలుసుకున్న అతడి అన్న భూపాల్‌రెడ్డి 100కు డయల్ చేయగా, కానిస్టేబుల్ రాజు సీఐ పుల్యాల కిషన్‌కు సమాచారం అందించాడు. ఎస్సై రాజ్‌కుమార్ ఆధ్వర్యంలో టీమ్ ఏర్పాటు చేసి దర్యాప్తు చేపట్టి జఫర్‌గడ్‌లో ఉన్న సందీప్‌రెడ్డిని క్షేమంగా అతడి కుటుంబ సభ్యులకు అప్పగించారు.

సాంకేతిక సమస్యలను పరిష్కరించాలి

వరంగల్, మార్చి 29 : ఎల్ఆర్ఎస్‌లో తలెత్తుతున్న సాంకేతిక సమస్యలు పరిష్కరించాలని మేయర్ గుండు సుధారాణి అధికారులను ఆదేశించారు. కార్పొరేషన్ ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్‌లను శనివారం ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా దరఖాస్తుదారులతో మాట్లాడారు. ఆన్‌లైన్‌లో మార్కెట్ విలువల్లో తేడాలు, ఫీజు జనరేషన్ తదితర సమస్యలుంటే వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. ఆది, సోమవారం కూడా హెల్ప్ డెస్క్‌లు పనిచేస్తాయని ఆమె తెలిపారు. మేయర్ వెంట ఇన్‌చార్జి సిటీప్లానర్ రవీందర్ రాడేకర్, ఏసీపీలు రజిత, ఏర్షాద్, శ్రీనివాస్‌రెడ్డి, టీపీఎస్‌లు పాల్గొన్నారు.

రేపు రిజిస్ట్రేషన్ కార్యాలయాలకు సెలవు లేదు

హనుమకొండ, మార్చి 29 : రిజిస్ట్రేషన్ కార్యాలయాలు ఆది, సోమవారం పని చేస్తాయని జిల్లా రిజిస్ట్రార్ ఫణీందర్ తెలిపారు. ఎల్ఆర్ఎస్ చివరి గడువు నేపథ్యంలో పలువురి అభ్యర్థనల మేరకు రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ ఇన్‌స్పెక్టర్ జనరల్ కార్యాలయం ఉత్తర్వుల మేరకు అన్ని రిజిస్ట్రేషన్ ఆఫీసులకు సర్క్యులర్ జారీ చేశామన్నారు. ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఆరోగ్య జాగ్రత్తలు పాటించాలి

కాజీపేట, మార్చి 29 : ప్రతి ఒక్కరూ ఆరోగ్య జాగ్రత్తలు పాటించాలని డాక్టర్ కేర్ సంస్థ ఎండీ ఏఎం రెడ్డి అన్నారు. 61వ డివిజన్ పరిధిలోని వడ్డేపల్లి ట్యాంక్ బండ్‌పై వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం డాక్టర్ కేర్ హోమియోపతి వారు ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. పలువురికి షుగర్, బీపీ పరీక్షలు చేశారు. వైద్యులు నిఖిల్, తేజ, ప్రీతి, వాకర్స్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు బొల్లపల్లి రాజేశ్వర్, శ్రీనివాస్, సంజీవరెడ్డి, శంకర్‌సింగ్ పాల్గొన్నారు.

ఉపాధి కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్ల పంపిణీ

భీమదేవరపల్లి, మార్చి 29 : మండలంలోని రాంనగర్ గ్రామంలో ఉపాధి పనులు చేస్తున్న కూలీలకు శనివారం వంగర ప్రభుత్వ వైద్య సిబ్బంది ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. వడదెబ్బ సోకితే వెంటనే వైద్యులను సంప్రదించాలన్నారు. కార్యక్రమంలో ఏఎన్ఎం బొంకూరి అన్నపూర్ణ, ఆశ కార్యకర్త గాజుల స్వరూప, ఫీల్డ్ అసిస్టెంట్ వేణు పాల్గొన్నారు.

పేద మహిళలకు చీరల పంపిణీ..

హనుమకొండ చౌరస్తా : మిర్యాల్‌కార్ సూరజ్‌రాజ్ 24వ వర్ధంతి సందర్భంగా హనుమకొండ లష్కర్‌బజార్‌లో మిర్యాల్‌కార్ సూరజ్‌రాజ్ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిరుపేద మహిళలకు మాజీ కార్పొరేటర్ మిర్యాల్‌కార్ దేవేందర్ చీరలు పంపిణీ చేశారు. అనంతరం చలివేంద్రం ప్రారంభించారు. వీర కుమార్, అశోక్, శివాజీ, రాజు, మోహన్‌లాల్, నర్సింగ్‌లాల్ పాల్గొన్నారు.

కాజీపేట రైల్వే స్టేషన్‌లో పోలీసుల తనిఖీలు

కాజీపేట, మార్చి 29 : కాజీపేట రైల్వే జంక్షన్‌లోని ప్లాట్‌ఫాంలు, రైల్వే పరిసరాల్లో శనివారం డ్రగ్స్ కంట్రోల్ టీం ఆధ్వర్యంలో పోలీసులు తనిఖీలు నిర్వహించారు. డ్రగ్స్ కంట్రోల్ టీం ఇన్‌స్పెక్టర్ సురేశ్ మాట్లాడుతూ.. వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో మత్తు పదార్థాల నియంత్రణ చర్యల్లో రైలు ప్రయాణికుల బ్యాగులను తనిఖీ చేశామన్నారు. తనిఖీల్లో ఆర్ఐ శివకేశవులు పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన ఉండాలి

హనుమకొండ, మార్చి 29 : చట్టాలపై ప్రతి ఒక్కరికీ అవగాహన ఉండాలని సఖీ వన్ స్టాప్ సెంటర్ అడ్మిన్ హైమావతి తెలిపారు. శనివారం హనుమకొండలోని సఖీ సెంటర్‌లో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సెంటర్ 24 గంటలు పని చేస్తుందని, సమస్య ఉంటే 181 మహిళా హెల్ప్ లైన్ నంబర్, చైల్డ్ లైన్ నంబర్ 1098కి కాల్ చేస్తే తక్షణ సహాయం, రక్షణ లభిస్తుందన్నారు. అదే విధంగా 0870-2452112, 7382983088 నంబర్లకు కాల్ చేస్తే సహాయం అందిస్తామని వివరించారు. పావని, శ్రీదేవి, విజయలక్ష్మి పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ మహిళ మృతి

జయలక్ష్మి

దామెర, మార్చి 29 : మండలంలోని పసరగొండ క్రాస్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన మహిళ చికిత్స పొందుతూ మృతి చెందిందని ఎస్సై కొంక అశోక్ శనివారం తెలిపారు. రేగొండ మండలం కనపర్తి గ్రామానికి చెందిన నేరెళ్ల జయలక్ష్మి (55) పసరగొండ క్రాస్ వద్ద ఈ నెల 28వ తేదీన రోడ్డు దాటుతుండగా హనుమకొండ నుంచి పరకాల వెళ్తున్న ఆర్టీసీ బస్సు ఢీకొన్నది. ఈ ఘటనలో జయలక్ష్మి తీవ్రంగా గాయపడగా, 108లో వరంగల్ ఎంజీఎం ఆస్పత్రికి తరలిచగా చికిత్స పొందుతూ మృతి చెందింది. ఆమె కుమారుడు శంకర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.